ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 150
శనివారం 30 నవంబర్ 2024
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## పాకిస్థాన్‌లో భారత్ పర్యటించదు

- విదేశాంగ శాఖ కీలక ప్రకటన
- భారత మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలి
- ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి సూచన

.. వివరాలు 7లో



# లగచర్ల విషయంలో వెనకడుగు

## నోటిఫికేషన్ ఉపసంహరిస్తూ సర్కారు ప్రకటన




- ఫార్మా సిటీ ప్లేస్‌లో ఇండస్ట్రియల్ పార్కు
- త్వరలోనే కొత్త నోటిఫికేషన్
- కాలుష్య రహిత కంపెనీలకు ప్రాధాన్యం
- ఆ మూడు గ్రామాలకు సీఎం శుభవార్త

రాష్ట్రంలో సంచలన సృష్టించిన వికారాబాద్ జిల్లా లగచర్ల ఫార్మా సిటీ భూసేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లగచర్ల ఫార్మ సిటీ భూసేకరణకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ప్రభుత్వం శుక్రవారం రద్దు చేసింది. ఫార్మా వి లేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తున్నట్టు ఉత్తర్వులు వెలువరించింది. లగచర్ల, హకీంపేట, పోల పల్లి గ్రామాల్లో ఫార్మ కంపెనీ ఏర్పాటు విష యంలో వెనక్కి తగ్గింది. టెక్స్‌టైల్ పరిశ్రమల కు ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పేర్కొంది. మళ్లీ కొత్తగా ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు కోసం భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనుంది.

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా మా రిన లగచర్ల భూ సేకరణ వివాదం ఓ కొలిక్కి వచ్చింది. ఇక్కడ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయబోతున్నట్లు మొదట్లో రేవంత్ రెడ్డి సర్కార్ తెలియజేసింది. ఈ కంపెనీ ఏర్పాటులో భాగంగా ప్రభు త్వ అధికారులు భూ సేకరణ కోసం లగచర్ల గ్రామానికి వెళ్లడం తో అక్కడ రైతుల నుంచి తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చింది. ఇక రైతులు ఏకంగా కలెక్టర్‌పై కూడా దాడి చేయడంతో ఈ దాడి వెనుక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. లగచర్ల ఘటనలో నిందితుడిగా ఉన్న కొడంగల్

మిగతా 2 లో

## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

02



# అత్యంత నిరుపేదలకే తొలి ప్రాధాన్యం

## ఇందిరమ్మ ఇండ్లలో వారికే మొదటి అవకాశం

- ప్రాధాన్య క్రమంలో ఇండ్లు కేటాయించాలి
- ఇందిరమ్మ యాప్‌లో లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలి
- ఉన్నత స్థాయి సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, రోమింగ్ న్యూస్: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. ముఖ్యంగా దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యత క్రమాన్ని ఎంచుకోవాలని చెప్పారు. శుక్రవారం సాయంత్రం తన నివాసంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విధివిధానాలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై సీఎం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించి పలు సూచనలు చేశారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యత ఇస్తున్న కారణంగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో

మిగతా 2 లో

## పార్లమెంట్ ఆందోళనలు

శీతాకాల సమావేశాలు సోమవారానికి వాయిదా



02

## గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ హస్తం

- గురుకులాల కార్యదర్శిగా ఉన్నప్పుడే తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నారు
- కేటీఆర్ జైలుకు వెళ్తాడని తెలిసి ప్రజల కోసం జైలుకు వెళ్తానని చెబుతున్నారు
- ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు



02

# దమ్ముంటే రా!

## ఏడాది పాలనపై తెలుసుకుందాం

- నీ పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు
- ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్దాం
- సీఎం రేవంత్‌కు కేటీఆర్ సవాల్



**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్య సామాన్యమైనదని కేటీఆర్

మిగతా 5 లో

## పెరిగిన చలి తీవ్రత

న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత



02

# ఆధిపత్యం కోసం రైతులను బలిపెట్టొద్దు



- బోనస్ కచ్చితంగా ఇస్తాం..
- బీఆర్ఎస్, బీజేపీపై మంత్రి తుమ్మల ఫైర్

**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:** రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని స్టేట్ అగ్రికల్చర్ మినిస్టర్ తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి

మిగతా 2 లో



## సిద్దిపేటలో రాష్ట్ర సాధనలో దీక్ష చేయని వారు లేరు

- స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్ప రాష్ట్ర సాధనలో పాల్గొంటే
- మాజీ మంత్రి హరీశ్‌రావు



## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్

02

## పెద్దపులి దాడిలో మహిళ మృతి



**ఆసిఫాబాద్, నవంబర్ 29 :** కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధువులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఆసిఫాబాద్ జిల్లాలో గత కొన్ని రోజులుగా పెద్దపులి కలలం సృష్టిస్తున్న విషయం తెలిసిందే. గురువారం ఉదయం వాంకిడి మండలంలోని సోనాపూర్ అటవీ ప్రాంతంలో పశువుల మందపై దాడిచేసింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు వెల్లడించారు. గత ఆదివారం కూడా మండలంలోని దాబా, బండకాస గ్రామంలో కోర్ డోబ్రాలొద్ది ప్రాంతంలో ఆవుల మందపై పులిదాడి చేసింది. ఈ దాడిలో ఒకఆవు మృతిచెందగా మరో రెండుఆవులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బండకాస గ్రామానికి చెందిన పశువుల కాపరి సోయం బాబురావు ఆదివారం మధ్యాహ్నం గ్రామసమీపం లో పశువులను మేతకు తీసుకువెళ్లాడు. మధ్యాహ్నం పులి పశువుల మందపై దాడిచేసింది. పశువుల కాపరి పులిని చూసి భయందోళనకు గురై గ్రామస్థులకు సమాచారం అందించారు. గ్రామస్థులు అటవీశాఖ అధికారులకు సమా చారం అందించారు. అనంతరం వారు వచ్చి ఆ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. పులి పశువుల మంద్దైప దాడి చేయడంతో సమీపప్రాంతాల గిరిజన రైతులు భయాందోళకు గురవుతున్నారు.

## పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, నవంబర్ 29 :** బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

## ముస్లింల ఓటు హక్కు రద్దు చేయాలి

**న్యూఢిల్లీ, నవంబర్ 29 :** ముస్లింలకు ఓటు హక్కు వద్దని.. వారి ఓటు హక్కును రద్దు చేయాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటకలోని విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ముస్లింలకు ఓటు లేకుండా చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. కనిపించిన భూములన్నీ తమవేనని వక్ఫ్ బోర్డు లాక్కోవడం ధర్మం కాదని చెప్పారు. మరోవైపు తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో చంద్రశేఖర స్వామీజీ క్షమాపణలు చెప్పారు. ముస్లింలు కూడా దేశ పౌరులేనని, ఓటు వేసే హక్కు వారికి ఉందని అన్నారు. అయితే ముస్లింలపై స్వామీజీ చేసిన వ్యాఖ్యలపై ఒక సామాజిక కార్యకర్త పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆయనపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

## సోమవారానికి సమావేశాలు వాయిదా

**న్యూఢిల్లీ, నవంబర్ 29 :** భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టుబడుతూ పెద్ద ఎత్తు న నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రా రంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినా దాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ స భ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవా రానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించా రు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగో ళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.


## మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

**హైదరాబాద్, నవంబర్ 29 :** తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజర య్యారు. జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామ న్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికా ర పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది.

# లగచర్ల విషయంలో వెనకడుగు

మొదటి పేజీ తరువాయి

మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లో రెండింటిని హైకోర్టు శుక్రవారం కొట్టివేసింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన లగచర్ల దాడి ఘటనలో బొంరాస్ పేట పోలీసులు పట్నం నరేందర్ రెడ్డిపై 3 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఇక ఈ ప్రాంతంలో ఎక్కువగా రైతులు అది కూడా గిరిజన రైతులు కావడంతో ఈ విషయంపై రేవంత్ రెడ్డి సర్కార్ పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే లగచర్ల ఘటనలో ఈయన ఇటీవల మాట్లాడుతూ అక్కడ ఏర్పాటు చేసేది ఫార్మా కంపెనీ కాదని ఇండస్ట్రియల్ కారిడార్ అంటూ మాట మార్చారు. దీంతో భారీగా వ్యతిరేకత వచ్చింది. అయితే తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ మరో అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారని చెప్పాలి. లగచర్ల ఘటనలో భాగంగా భూసేకరణను రద్దు చేస్తున్నట్లు తెలంగాణ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం సంచలనంగా మారింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. ఇలా భూ సేకరణ రద్దు




చేసుకోవడంతో ఇక ఇండస్ట్రియల్ కారిడార్ కూడా ఏర్పాటు చేసే అవకాశాలు లేవని స్పష్టంగా తెలుస్తోంది. ఇక ఈ విషయంపై మొదటి నుంచి కూడా బీఆర్ఎస్ నాయకులు ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే. పచ్చని పంటలు పండే పొలాలను రేవంత్ రెడ్డి తన అల్లుడికి కానుకగా ఇవ్వడం కోసమే ఈ ఫార్మా కంపెనీ ఏర్పాటు చేయబోతున్నారంటూ విమర్శలు చేశారు. అయితే చివరికి ఈ విషయంలో తెలంగాణ ప్రభుత్వం వెనుకడుగు వేసింది. గతంలో ఫార్మా సిటీ విలేజీల కోసం ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్లను వెనక్కి తీసుకున్నట్లు వికారాబాద్ కలెక్టర్ పత్రికల్లో ప్రకటనలు జారీ చేశారు. తాజాగా ఇండస్ట్రియల్ పార్కు భూసేకరణ కోసం తాండూరు సబ్ కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ నియమించారు. త్వరలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయనున్నారు. రైతుల అభిప్రాయాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. రానున్న పారిశ్రామిక పార్కులో టెక్స్ టైల్, కాలుష్య రహిత పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలని సర్కారు భావిస్తోంది. ఫార్మా కంపెనీలు కాకుండా ఇతర సంస్థలకైతే స్వచ్ఛందంగా భూములు ఇస్తామని స్థానిక ప్రజలు చెబుతున్నారని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

### గురుకులాల్లో కుట్రల వెనుక

# ఆర్ఎస్ ప్రవీణ్ హస్తం

### ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ ఆరోపణలు




హైదరాబాద్, నవంబర్ 29: బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు. కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.



## అత్యంత నిరుపేదలకే తొలి ప్రాధాన్యం

మొదటి పేజీ తరువాయి

గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. అందుకోసం అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని, ముఖ్యంగా ఇందిరమ్మ యాప్‌లో ఎలాంటి లోపాలు, లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు ఎవరైనా ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకోవాలని ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని చెప్పారు. ఈ పథకం సమర్థవంతంగా కొనసాగించడానికి గృహ నిర్మాణ శాఖలో అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని అన్నారు.

## న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత



**హైదరాబాద్, నవంబర్ 29 :** రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహీర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది. ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## ఆధిపత్యం కోసం రైతులను బలిపెట్టొద్దు

ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణిం చారు. పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు ఉందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమస్యలున్నాయని పేర్కొన్నారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ.12 వేల నుంచి రూ.15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగిస్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయంగా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపించారు.

### సహకార సొసైటీలు రెగ్యులర్ ఉద్యోగులతో పాటు

# సమానంగా ఐఆర్

### యూనివర్సిటీ , ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వర్తింపు

### సమాన మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 29 :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా సహకార సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ (మధ్యంతర భృతి) మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న మూలధన వేతనంపై 5 శాతం మధ్యంతర భృతి మంజూరు చేస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. ఈ రంగంలోని ఉద్యోగులకు పెరిగిన జీతాలు అందుకోనున్నారు. క్రితం ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వ ఉద్యోగులు, ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం మధ్యంతర భృతిని పెంచింది. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఆ నిర్ణయంతో లబ్ధి పొందారు. కాగా.. వారికి సైతం అప్పట్లో 5 శాతమే మధ్యంతర భృతిని అందించారు. ఇప్పుడు.. ప్రజా విజయోత్సవాల నేపథ్యంలో మిగతా ఉద్యోగుల నుంచి వస్తున్న వినతులను పరిగణలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం.. అందరికీ మేలైన నిర్ణయం తీసుకోవాలని భావించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ రంగ ఉద్యోగులకు సైతం మధ్యంతర భృతిని మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

## రొయ్య పొట్టుతో విత్తనం జట్టు

**హైదరాబాద్, నవంబర్ 29 :** వృథాగా పడేసే రొయ్య పొట్టుకు పలు సేంద్రీయ పదార్థాలను కలిపి విత్తనాలపై పొరలుగా చేసి నాటడం ద్వారా అధిగ దిగుబడితో పాటు చీడపీడల నివారణ, భూసార సంరక్షణతో మొక్కలకు రక్షాకవచంగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ నూనెగింజల పరిశోధన సంస్థ (ఐఐవోఆర్) శాస్త్రవేత్తలు ఆర్డీ ప్రసాద్, కేఎస్‌వీ పూర్ణచంద్రికలు ఐదు సంవత్సరాల పాటు పరిశోధన చేసి మండలి (ఐకార్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టీఆర్ శర్మ, ఐఐవోఆర్ డైరెక్టర్ ఆర్కే మాథుర్‌లు గురువారం రాజేంద్రనగర్‌లోని ప్రధాన కార్యాలయంలో బయో పాలిమర్‌ను ఆవిష్కరించారు. రొయ్య పొట్టును శుద్ధి చేసి, ద్రవంగా మార్చి దానికి మొక్కలకు మేలు చేసే ట్రైకోడెర్మా, ఇతర సూక్ష్మ పోషకాలు, జీవ, సేంద్రీయ పదార్థాలను కలిపి ఆ మిశ్రమాన్ని విత్తనాలకు పొరలుగా చేయించారు. వాటిని వికారాబాద్ జిల్లాలోని గిరిజన తండాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా, మంచి ఫలితాలు వచ్చాయి. బయో పాలిమర్ ఆధారిత సీడ్ కోడింగ్ విధానానికి బయో పాలిమర్ పేరిట దరఖాస్తు చేసుకోగా, వినూత్న ఆవిష్కరణగా పేటెంట్ లభించింది. బయోపాలిమర్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన శ్రీకర్ బయోటెక్, కోల్‌కతాకు చెందిన ఎదుకా ఆగ్రోటెక్ సంస్థలతో ఐఐవోఆర్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు బయోపాలిమర్‌ను ఎకోమెర్ పేరిట శుక్రవారం నుంచి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని శ్రీకర్ బయోటెక్ ఛైర్మన్ శ్రీనివాస రావు వెల్లడించారు.


ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
30 నవంబర్
2024






# గోపా వన భోజనాలకు భారీ ఏర్పాట్లు

- ఎక్కడా లోటు పాట్లు లేకుండా నిర్వహించాలని నిర్ణయం
- నేడు సంజీవయ్య పార్కులో మరోసారి సమీక్ష చేయనున్న బండి సాయన్న బృందం
- డిసెంబర్ 1న ఉదయం 8 గంటలకు ఉసిరి చెట్టు పూజతో కార్యక్రమానికి శ్రీకారం
- జూమ్ మీటింగ్ లో వచ్చిన సూచనలను అమలు చేస్తామన్న ఈసీ







హైదరాబాద్, రోమింగ్ న్యూస్: గౌడులు అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే గోపా వనభోజనాలను ఏలాంటి లోటుపాట్లు లేకుండా అద్భుతంగా నిర్వహించాలని శుక్రవారం రాత్రి నిర్వహించిన గోపా జూమ్ మీటింగ్ లో పాల్గొన్న గోపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంతో చరిత్ర కలిగిన వనభోజనాల కార్యక్రమం అత్యంత ప్రాధాన్యత కలిగినటువంటిది... ఎంతో మంది గోపాకు దగ్గరై తమ సేవలను విస్తృతం చేసే అవకాశం ఉన్నటువంటి కార్యక్రమం... అందువల్ల పాల్గొనే ప్రతి ఒక్కరు ఆనందంగా తిరిగి వెళ్లే విధంగా చూసుకోవలసిన బాధ్యత ఈసీ సభ్యుల పైన ఉన్నదని, రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే జిల్లాల కార్యవర్గ సభ్యులు కూడా మమేకమై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తక్షణ అవసరంగా రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ. శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి మొగిలి రఘునాథ్ గౌడ్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భోజనాలకు ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని, పెద్ద టెంట్లు ఎక్కువగా వేసినట్లయితే ఎక్కువ మంది ఒకేసారి భోజనాలు చేసే అవకాశం ఉంటుందని పలువురు చేసిన సూచనలను ఈసీ పరిగణలోకి తీసుకున్నది గత సంవత్సరం కన్నా పెద్ద ఎత్తున ఈ సంవత్సరం టెంట్లను ఏర్పాటు చేయడంతో పాటు కౌంటర్లలో సరైన క్యాటరింగ్ బాయ్స్ ను అందుబాటులో ఉంచడం వల్ల భోజనం కోసం పెద్ద లైన్లు ఏర్పాటు కాకుండా త్వరగా భోజనం చేసే అవకాశాన్ని కలిగించాలని నిర్ణయించారు. అదేవిధంగా సభా వేదికను హుందాగా నిర్వహించడం కోసం స్టేజ్ కమిటీ అప్రమత్తంగా ఉండాలని, స్టేజీపైకి ఎక్కువమంది ఒకేసారి రాకుండా పక్క ప్లాన్ ప్రకారం వేదిక కు హుందాతనం తెచ్చే విధంగా సభ్యులు మసులుకోవాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు గొట్టిపర్తి భాస్కర్ చేసిన సూచనను ఈసి ఆమోదించింది... అదేవిధంగా స్టేట్ బాడీలోని ప్రతి సభ్యుడు ముఖ్య అతిథిని తమ తమ హోదాలలో ఉన్నవారితో కలిసి ఫోటోలు తీసుకునే అవకాశాన్ని గ్రూపుల వారిగా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. తద్వారా ప్రతి ఒక్కరూ వచ్చే ఏడాది వరకు ఉత్సాహంగా పని చేయడానికి స్ఫూర్తిని పొందుతారని అభిప్రాయం వ్యక్తం అయింది. స్పోర్ట్స్ కమిటీ ఇన్చార్జి, ఉపాధ్యక్షులు కొర్రెల యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో క్రీడలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. గోప వనభోజనాలకు వచ్చే ప్రతి ఒక్కరినీ సాదరంగా ఆహ్వానించేందుకు రిసెప్షన్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలోని సుమారు ఐదుగురు ఈసీ మెంబర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించనున్నారు అదేవిధంగా వచ్చిన ప్రతి సభ్యుని వివరాలను నమోదు చేసుకోవడం కోసం రిజిస్ట్రేషన్ కమిటీని కూడా ఏర్పాటు చేశారు అదేవిధంగా వచ్చిన ప్రతి ఒక్కరికి బ్యాడ్జి బహుకరించడం చిరునవ్వుతో పలకరించడం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న చేసిన సూచనలు రిసెప్షన్ మరియు రిజిస్ట్రేషన్ కమిటీలు అమలు చేయనున్నాయి. ఈ కార్యక్రమంలో చెక్కిళ్ళ మధుసూదన్ గౌడ్, అల్లమాల లక్ష్మణ్ గౌడ్, అయోధ్య గౌడ్ ఎలమగంటి మీరయ్య గౌడ్, చీకూరి సత్యం గౌడ్, గంగాపురం పద్మ, ముంజా వెంకట్రాజమ్ గౌడ్, రామ్నాథ్ గౌడ్, బత్తిని సత్యనారాయణ గౌడ్, పులుసు సాయిబాబా గౌడ్, జి వేణు గౌడ్, కుర్మిళ్ళ చంద్రశేఖర్ గౌడ్, ముకురాల చంద్రశేఖర్ గౌడ్, కళ్యాణ్ చక్రవర్తి గౌడ్, ఆనంద్ గౌడ్, పండరి గౌడ్, బత్తిని వినయ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొని తమ సూచనలను సలహాలను ఇచ్చారు.

**నేడు సంజీవయ్య పార్కులో మరోసారి సమీక్ష చేయనున్న బండి సాయన్న బృందం**

సంజీవయ్య పార్కులో డిసెంబర్ 1న జరగనున్న గోపా వనభోజనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం ఏర్పాట్లను ప్రత్యక్షంగా పర్యవేక్షించేం దుకు శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు సంజీవయ్య పార్కు ఆవరణలో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి అందుబాటులో ఉన్న ఈసీ సభ్యులు, జిల్లాల కార్యవర్గ సభ్యులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. కమిటీల వారిగా సమీక్ష కూడా చేస్తామని చెప్పారు. ఈరోజు కమిటీల నియామకం జరిగినది... వాటికి సంబంధించి అమలు తీరుతెన్నులను పర్యవేక్షిస్తామని ఆయన వెల్లడించారు. ఏ... ఏ పనులు ఎక్కడ జరగాలి? ఆటలు పోటీలు ఎక్కడ జరగాలి? సభా వేదిక ఎక్కడ ఉండాలి? వేదిక ఎక్కడ వేయాలి... అనే అన్ని అంశాలను శనివారం మధ్యాహ్నం వరకు ఫైనల్ చేస్తామని ఆయన వివరించారు.

# చిన్న వయస్సులో పెళ్ళి - చిక్కులకు మూలం!!

## సంగారెడ్డిలో స్కోప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం గ్రాండ్ సక్సెస్








సంగారెడ్డి, రోమింగ్ న్యూస్: బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా స్కోప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.బాల్ వివాహ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ లో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సునీత దేవి మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేవి 16వ శతాబ్దంలోనే ప్రారంభమయ్యాయి. ఆ తదనంతరం కూడా వయసుతో నిమిత్తం లేకుండా పెద్ద వయసులో ఉన్నటువంటి మగవారికి బాల్యం నిండకుండానే అమ్మాయిలను ఇచ్చి పెళ్లి చేసేవారు. పూర్వకాలంలో పుత్తడి బొమ్మ పూర్ణమ్మ, కన్యాశుల్కం, సతీసహగమనం మొదలగునవి మూఢ ఆచారాల ప్రకారంగా అమ్మాయిలకు పెళ్లిళ్లు చేసి చదువులకు దూరంగా ఉండటం వల్ల అమ్మాయిలు జ్ఞానాన్ని సంపాదించుకోలేక ఎన్నో ఇబ్బందులు, సమస్యలకు గురైనారు. పైన సూచించిన ఈ దురాచారాలను రూపుమాపడానికి అనేకమంది మహానుభావులు ప్రయత్నం చేసి సతీసహగమనము అనే మూఢ ఆచారాలను నిర్మూలించి వితంతు పునర్వివాహం చేయుటకు రాజా రామ్ మోహన్రాయ్, గురజాడ అప్పారావు అనే మహానుభావులు తమ తమ జీవితాలను బాలికల ఉన్నతికి త్యాగం చేసినారు. స్వాతంత్రానంతరం బాలికల పరిరక్షణ నిమిత్తం అనేక చట్టాలు తీసుకువచ్చిన అవి అమలుకు నోచుకోలేదు. ఏది ఏమైనప్పటికీ గతంతో పోలిస్తే బాలికల చదువు నిష్పత్తి పెరిగి మెరుగుపడినప్పటికీ అందుకోవలసినంత స్థాయిని మరియు అవగాహనను పెంచుకొని గొప్ప చదువులు చదివి బాలికలు పరిణతిని సాధించవలసిన అవసరం ఉందని తెలియజేశారు. 2. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రత్నం గారు మాట్లాడుతూ 1000 బాలురకు 927 బాలికలు జన్మిస్తున్నారని తెలిపారు. నిష్పత్తి తగ్గిపోతుంది. కాబట్టి బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి గొప్పగా ఎదిగినప్పుడు ఇలాంటి సామాజిక రుగ్మతలను నివారించవచ్చని తెలిపారు. అదేవిధంగా ఐక్యరాజ్యసమితి వారు బాల బాలికల నిమిత్తం 54 హక్కులను ప్రకటించారు. ఇందులో ప్రధానమైనవి నాలుగు జీవించే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, రక్షణ పొందే హక్కు మరియు భాగస్వామ్యం పొందే హక్కు మొదలగునవి బాలికలు ఉపయోగించుకోవాలని తెలిపినారు. 3. జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి గోవిందరామ్ గారు బాలికలు 18 సంవత్సరాలు నిండడమే కాదు పూర్తిగా ఆర్థికమైన పరిపుష్టి మరియు మానసిక పరిపక్వత సాధించిన తర్వాత పెళ్లిలు చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపినారు. నేటి కాలంలో చిన్న చిన్న సమస్యలకు, కారణాలకు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది సరైన విధానం కాదని తెలిపినారు. దృఢమైన మన మానసిక స్థితిని సాధిస్తూ ఎప్పటికప్పుడు నూతన మైన ఆలోచనలను అవలంబిస్తూ జీవితంలో స్థిరపడాలని తెలియజేసినారు. ముఖ్యంగా బాలికలు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి మీ మీ తల్లిదండ్రులకు తెలియజేస్తూ ఉన్నత చదువుల వైపు పయనించాలని తెలియజేసినారు. ముఖ్యంగా నీ పైన నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించే ప్రయత్నం చేయాలని తెలియజేశారు.

4. సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి కల్పన గారు మాట్లాడుతూ ఇలాంటి ఇబ్బందులు సమస్యలు మీ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి 181 ఫోన్ చేసి మీ మీ సమస్యలకు పరిష్కారాలు తెలుసుకొని ముందుకు సాగాలని తెలిపినారు. ముఖ్యంగా బాలికలు సందర్భం ఏదైనా, సమస్య ఏదైనా 24 గంటలు అందుబాటులో ఉంటాము. కాబట్టి 181 నెంబర్ కు ఫోన్ చేసి అవసరమైనప్పుడు మా యొక్క షెల్టర్ ను ఉపయోగించుకోవాలని తెలిపినారు.

5. చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ శ్రీ యాదగిరి గారు మాట్లాడుతూ భృణ హత్యలు జరగడం వలన స్త్రీ నిష్పత్తి ఘనంగా తగ్గడం మూలంగా బాలికలపై లైంగిక వేధింపులు అధికమవుతున్నాయి. నేటి కాలంలో సోషల్ మీడియా మూలంగా బాల బాలికలు అతి స్వల్ప కాలానికి ఆకర్షణకులోనై విద్యార్థి దశలోనే తమ జీవిత ఎదుగుదలకు ఆటంకం ఏర్పరచుకొని తమ తమ తల్లిదండ్రుల యొక్క నమ్మకాన్ని విశ్వాసాన్ని కోల్పోతున్నారు. కాబట్టి తల్లిదండ్రులకు తమ బాధ్యతను తీర్చుకోవాలని ఉద్దేశంతో బాల్య వివాహాలు చేయడం జరుగుతుంది. కాబట్టి విద్యార్థులకు మనము చదువుపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించి జీవితంలో ఆర్థికంగా స్థిరపడిన తదనంతరం వివాహాలు చేసుకోవాలని తెలియజేసినారు. బాల బాలికలకు ఎక్కడైనా ఇలాంటి ఇబ్బందులు ఎదురైనా 1098 ఫోన్ చేసి సమాచారాన్ని తెలియజేసినట్లయితే వెంటనే మేము ఆ సమస్యకు పరిష్కారం చూపుటకు ప్రయత్నం చేస్తామని తెలియజేశార. 6. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి శ్రీ రమేష్ సార్ గారు మాట్లాడుతూ బాల్య వివాహాల మూలంగా మాతృ మరణాలు మరియు శిశు మరణాలు సంభవించడం దేశం ఇంకా వెనుకబడుటకు కారణం అవుతుందని తెలియజేసినారు. కాబట్టి బాలికలుగా మనము మన ఇంటి వారిని ఇంటి చుట్టుపక్కల వారిని అదేవిధంగా మన బంధువులను మరియు మనకు తెలిసిన వారందరికీ బాల్య వివాహాల అనర్థాల గురించి తెలియజేస్తూ మీరు అలాంటి వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు. బాలికలు న్యాయపరంగా ఎదురయ్యే సమస్యలు, ఇబ్బందులు మరియు సందేహాలకు సంబంధించిన ప్రశ్నలకు సంబంధించి చట్టపరమైన రక్షణ, రక్షణ పొందే మార్గాల గురించి సూచనలు/ సలహాలు రూపంలో వివరముగా తెలియజేసినారు. అమ్మాయిలు పెళ్లి చేసుకొని అత్తవారింటికి వెళ్ళిన తర్వాత పిదప వృద్ధాప్యంలో ఉన్న, ఉన్నటువంటి తమ తమ తల్లిదండ్రుల బాగోగులు చూసుకోవాలని తెలియజేసినారు. శిక్షకు గురి అయ్యే అవకాశం ఉందని కూడా తెలియజేశారు.



7. స్కోప్ సంస్థ జిల్లా సమన్వయకర్త మాణయ్య గారు మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిగినచో ఇరువురు పెద్దలకు మరియు ఇరువురికి తల్లిదండ్రులకు, పెళ్లి పెద్దలకు మరియు బాల్య వివాహం అని తెలిసి పాల్గొన్న వారందరికీ రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమానా ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా సమాజంలోని ఇలాంటి రుగ్మతలపై అవగాహన కార్యక్రమాలతో పాటు తగిన సూచనలు సలహాలు అందిస్తూ సమాజంలోని మూఢనమ్మకాలను పారదోలుటకు ప్రభుత్వంతో కలిసి పని చేస్తుందని తెలియజేసినారు. ముఖ్యంగా బాల కార్మికులు, బాల్య వివాహాలు మరియు బాలల అక్రమ రవాణా జరగకుండా చైల్డ్ ప్రొటెక్షన్ వారితో కలిసి సమన్వయం తో పనిచేయడం జరుగుతుందని తెలియజేశారు. కళాశాల విద్యార్థినిలు నాటిక రూపంలో బాల్య వివాహాల వల్ల కలిగే మాతృ మరణాలు మరియు శిశు మరణాల గురించి తెలియజేయడంతో సబికులందరూ ఎంతో వేదన భరి 
తులయ్యారు . ఇట్టి కార్యక్రమంలో కళాశాల బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు అదేవిధంగా స్కోప్ సంస్థ సిబ్బంది రామ గౌడ్, సవిత, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి


**బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్**



ఆలేరు రూరల్, రోమింగ్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ గ్రామ గ్రామాన బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టనున్న బైక్ ర్యాలీ సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ అధ్యక్షతన శుక్రవారం ఆలేరు సాయిబాబా గుడి సమీపంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గత పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్లుగా మారింది. కాంగ్రెస్ పార్టీ గతంలో మోసపూరిత, అలవికాని హామీలతో ప్రజలను మభ్యపెట్టి ప్రభుత్వంలోకి వచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించింది. మహాలక్ష్మి కింద మహిళలకు రూ. 2500 జాడలేద రైతు భరోసా కింద రూ. 15 వేలు దేవుడెరుగు. ఉన్న రూ. 10 వేల రైతుబంధు ఊసేలేదు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి నిధులు తప్పితే..కౌలు రైతులకు రూ. 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు దిక్కులేదు. రూ. 2 లక్షల చొప్పున రుణమాఫీ అన్నరు.. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మేర కూడా రుణమాఫీ పూర్తికాలేదు.చేయూత కింద వృద్ధులు, వితంతువులకు రూ. 4 వేల చొప్పున పెన్షన్ అమలు కాలేదనీ రచ్చ శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఐరన్ లెగ్ లా మారింది. కాంగ్రెస్ పార్టీ ఉచిత పథకాలను ప్రజలు తిరస్కరించారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే. బిజెపి ప్రజలకు చెప్పిందే చేస్తుంది.. చేసేదే చెప్తుందని నిరూపితమైంది శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు అర్చన, నాయకులు సందీప్ శ్రీకాంత్ కిషోర్ అమరేందర్ నరసింహ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సహృదయ అనాథ వృద్ధ ఆశ్రమంలో బ్రెడ్ పంపిణీ

**జర్నలిస్ట్ నవీన్ గౌడ్ కుమారుడు మనోజ్ గౌడ్ పుట్టినరోజు సంధర్భంగా...**






యాదాద్రి,రోమింగ్ న్యూస్: యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం చందేపల్లి గ్రామ వాసి మాజీ ఉప సర్పంచ్ సుదగాని మల్లేష్ గౌడ్ మనవడు సుదగాని మనోజ్ గౌడ్ ( జర్నలిస్ట్ సుదగాని శైలజ - నవీన్ గౌడ్ కుమారుడు ) పుట్టిన రోజు సందర్భంగా రాయగిరి లోని సహృదయ వృద్ధ అనాధాశ్రమంలో బ్రెడ్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోజ్ తండ్రి, వుదయం దినపత్రిక జిల్లా స్టాప్ రిపోర్టర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సూదగాని నవీన్ గౌడ్ మాట్లాడుతూ.... మా కుమారుడి పుట్టిన రోజు వేడుకలు సహృదయ అనాథ ఆశ్రమంలో చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో జరుపుకోవడం వల్ల అనాథలకు భరోసా కల్పించిన వాళ్లకు అవుతమన్నారు. ప్రతి యేటా మా బాబు పుట్టినరోజు సంధర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కళ్లెం వెంకటేశ్ గౌడ్, సదగాని లావణ్య - రాంబాబు గౌడ్, క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్ట్ , తెలంగాణ జర్నలిస్ట్ యునియన్ (టిజేయు) జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు, ఆశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు .

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 30 నవంబర్ 2024




# యాదగిరిగుట్టలో వైభవంగా గిరిప్రదక్షిణ




యాద గిరిగుట్ట లక్ష్మీనరసింహుడి ఆలయంలో శుక్రవారం స్వామి వారి జన్మనక్షత్రం పురస్కరించుకుని గిరి ప్రదక్షిణను వైభవంగా చేపట్టారు. రాష్ట్ర నలుమూలల నుంచి తరలి వచ్చిన సుమారు 10వేల మంది భక్తులు ప్రదక్షిణలో పాలొ న్నారు. ఉదయం 5.30గంటలకు వేద మంత్రాలు, ఆస్థాన విద్వాం సుల మంగళవాయిద్యాల నడుమ ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఆలయ ఈవో ఏపూరు భాస్కర్రావు ప్రత్యేక పూజలు చేసి హారతి ఇచ్చి గిరి ప్రదక్షిణను అధికారికంగా ప్రారంభించారు. కాగా ప్రతి నెల స్వాతి రోజున కొండ చుట్టూ రెండున్నర కిలోమీటర్ల మేర గిరిప్రదక్షిణ చేయడం ఆనవాయితీ వస్తోంది. సుమారు 10వేల మంది భక్తులు 45 నిమిషాల పాటు స్వామిని స్మరిస్తూ గిరిప్రదక్షిణ పూర్తి చేశారు. అనంతరం స్వామిఅమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

ఆలయ ముఖమండపంలో వేకువజామున అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించారు. నిత్యారాధనల అనంతరం ఉత్సవమూర్తులకు హారతి నివేదించారు. ముఖ మండ పంలో 108కలశాల్లో పంచామృతాలు నింపి పంచసూక్త పఠనాలతో హెూమం చేపట్టి ఉత్సవమూర్తులను అభిషే కించారు. తులసీ దళాలతో సహస్రనామార్చనలు చేప ట్టారు. వేద మంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ అషో త్తర శతఘటాభిషేకం నిర్వహించి 108 సువర్ణ పుష్పాలతో అర్చించారు. సాయంత్ర స్వామివారి జన్మనక్షత్రం సంద ర్భంగా దివ్యమనోహరంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మండలంలోని మల్లాపురం దేవస్థాన గోశాలలో తులసీ దామోదర కల్యాణం, సత్యనా రాయణ స్వామి వ్రతం, వనభోజనాలు ఘనంగా చేపట్టారు.

### అమ్మవారికి ఊంజల్ గ్రేవోత్సవం

స్వామివారి సన్నిధిలో శుక్రవారం స్వామివారికి స్వర్ణ పుష్పార్చన, అమ్మవారికి ఊంజల్ సేవోత్సవం వైభవంగా జరిపారు. ఆగమశాస్త్ర రీతిలో పూజారులు వేకువ జామున సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొ లిపి పంచామృతాలు. వేదమంత్ర పఠనాలతో అభిషేకం. తులసీదళాలు, కుంకు మతో ఆర్చించారు. ప్రాకార మం డపంలో హెూమం. %దీజుచీజుఖీ×ు% నిత్యకల్యాణం సంప్రదాయరీతిలో కొనసాగాయి. సాయంత్రం ప్రధానా లయంలో కొలువు దీరిన ఆండాళ్ అమ్మవారిని దివ్య మనోహరంగా అలంకరించి తిరువీధుల్లో ఊరేగించిన అర్చకులు అద్దాల మండపం ఊయలలో అధి ష్టింపజేశారు. అలాగే 'పాతగుట్ట ఆలయంలో నిత్య పూజలు సంప్ర దాయ రీతిలో కొనసాగాయి. అనుబంధ శివాల యంలో పర్వత వర్ధిని రామ లింగేశ్వరస్వామి వారికి నిత్య పూజలు, యాగశాలలో చండీహెూమం శైవాగమ పద్ధంతి చేపట్టారు. కాగా, కార్తీక మాసం పురస్కరించుకొని కొండ కింద వ్రత మండపాల్లో 944 జంటలు వ్రతాలు చేశారు.

### భక్తుల సందడి

పవిత్ర కార్తీక మాసం, స్వాతి నక్షత్రం, లక్ష్మీవారం శుక్ర వారం కావడంతో ఉభయ క్యూలైన్లు, తిరువీదులు భక్తు లతో సందడిగా మారాయి. గిరిప్రదక్షిణ భక్తులతో కలిసి సుమారు 36 వేల మంది ఇష్టదైవాలను దర్శించుకునేం దు కు తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు సంద డిగా మారాయి. ప్రత్యేక, ధర్మదర్శన క్యూలైను భక్తులు రద్దీ నెలకొనగా ఉదయం 9 నుంచి 10గంటలు. సా యంత్రం 4 నుంచి 5 గంటల వరకు బ్రేక్ దర్శనం, మధ్యాహ్న 12 నుంచి ఒంటి గంట వరకు ఆరగింపు సమయంలో క్యూ లైన్లు నిలిపివేసినందున ఆ తర్వాత కొద్దిగా రద్దీ పెరిగింది. ప్రధానాలయం. కల్యాణోత్సవ మండపం ప్రత మం డ పాలు, ఆలయ తిరువీ దులు, ప్రసాద విక్రయశాలలు సం || దడిగా మారగా ఆలయ ఉత్తర రాజ గోపురం ఎదురుగా భక్తులు ఫోటోలకు పోటీ పడ్డారు.



వారి ఆదాయము.రూ: 39,94,950/-
కళ్యాణ కట్ట 60,000/-
ప్రధాన బుకింగ్ 2,64,900/-
కైంకర్యములు 5,201/-
సుప్రభాతం 8,700/-
బ్రేక్ దర్శనం 2,44,500/-
వ్రతాలు 8,04,000/-
వాహన పూజలు15,800/-
%ఎ×గ్రా% దర్శనం 3,82,800/-
ప్రచారశాఖ 43,000/-
పాతగుట్ట 23,810/-
కొండపైకి వాహన ప్రవేశం 4,00,000/-
యాదబుషి నిలయం 1,10,840/-
సువర్ణ పుష్పార్చన 89,832/-
శివాలయం 22,650/-
శాశ్వత పూజలు 92,500/-
పుష్కరిణ 1,600/-
ప్రసాదవిక్రయం 13,38,860/-
లాకర్స్ 300/-
అన్నదానం 39,325/-
విమానాగోపురం 46,332 /-




# తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ రాజకీయం



అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాలలో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు

ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్ధమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది.

మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరిం చబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ÷నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు. వీరి పోటాపోటీ రాజకీయం మరోసారి తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

# దుబాయ్‌లా భారత్‌లో టాక్స్ ఫ్రీ స్టేట్

కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా పన్ను విధానంలో మార్పులు చేయలేదు. అయితే కొత్త పన్ను విధానంలో మాత్రం.. కీలక మార్పులు చేస్తోంది. ఇటీవల స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచింది. ఇదే సమయంలో పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. మరింత సరళీకృతం చేసింది. దీంతో మధ్య తరగతి ప్రజలకు, మధ్య ఆదాయ వర్గానికి ఉపశమనం కలిగింది. మన దేశంలో నిర్దిష్ట పరిమితికి మించి సంపాదించే డబ్బుపై ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఇక ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత కట్టాలి అనేది .. ఆయా టాక్స్ శ్లాబులపై ఆధారపడి ఉంటుంది. పాత పన్ను విధానంలో.. కొన్ని టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లతో పన్ను మినహాయింపులు పొందొచ్చు.

÷-రపంచంలోనే అత్యంత ధనిక నగరాల్లో ముందు వరుసలో ఉన్న దుబాయ్‌లో టాక్స్ ఉండదన్న సంగతి తెలిసిందే. ఇక మన దేశంలో కూడా ఇలాంటి ఒక రాష్ట్రం ఉంది. సిక్కిం రాష్ట్ర ప్రజలు.. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. వీరికి టాక్స్ పేమెంట్స్ నుంచి మినహాయింపు ఉంది. మన దేశంలో అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం కూడా ఇదే. భారత్‌లో 22వ రాష్ట్రంగా గతంలో విలీనమైంది. 1975లో ప్రత్యేకంగా ఒక రెఫరెండం నిర్వహించి మరీ సిక్కింను దేశంలో విలీనం చేశారు. అప్పుడే సిక్కింను పరిపాలిస్తున్న రాజు.. విలీనం కోసం ఒక షరతు పెట్టారు. ఇప్పటివరకు అంటే 1975కు ముందు పన్ను చెల్లింపుల్లో తాము ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటిస్తున్నామో.. విలీనం అయిన తర్వాత కూడా అలాగే ఉండాలని సూచించారు. అంటే.. ఒక ప్రత్యేక హోదా కిందే దేశంలో విలీనానికి ఒప్పుకుంది. 1975కు ముందు నుంచే సిక్కిం.. తమ సొంత పన్ను చట్టం- 1948 అనుసరిస్తూ వస్తుంది. దీని ప్రకారమే కేంద్రానికి వీరు పన్ను చెల్లించరు. 2008లో మాత్రం కేంద్రం.. సిక్కింలో ఉన్న ఇన్‌కంటాక్స్ యాక్ట్‌ను రద్దు చేసింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆర్టికల్ 371 (ఎఫ్) విధించింది. టాక్స్ పేమెంట్స్ కోసం కొత్తగా సెక్షన్ 10 (26 ఏఏఏ) తెచ్చింది. దీని ప్రకారం కూడా.. సిక్కింలోని 94 శాతం జనం పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపులు పొందుతున్నారు. ఈ సెక్షన్ ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి స్వీకరించే డివిడెండ్లు, సెక్యూరిటీలపై కూడా వడ్డీల వంటి విషయంలో సిక్కిం ప్రజలు టాక్స్ బెనిఫిట్స్ పొందుతున్నారు. సిక్కింతో పాటుగా.. ఇతర ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, మణిపుర్, నాగాలాండ్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ వంటి ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజలకు కూడా పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంది. సెక్షన్ 10(26) ప్రకారం కొన్ని ప్రత్యేక ప్రాంతాల ప్రజలకు ఈ టాక్స్ వర్తించదు.

# ఏపీలో ఆర్టీసీ ప్రయాణికులకు గుడ్ న్యూస్..

## ఏసీ బస్సు సర్వీసులలో టికెట్‌చార్జీలు తగ్గింపు..!

అమరావతి, నవంబర్ 29 : ఆంధ్రప్రదేశ్‌లో రాత్రివేళ్లలో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతుండడంతో, బస్సు ప్రయాణికులపై ఆ ఎఫెక్ట్ చూపుతుంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఇప్పుడు ఏపీ బస్సులు ఎక్కేందుకు జంకుతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సు సర్వీసులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సీట్లు ఫుల్ కాకుండానే అలాగే వెళ్లాల్సివస్తోంది..! ఆర్టీసీపై శీతాకాలం ప్రభావం చూపుతోంది. రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు భారీగా తగ్గుతూ ఉండడంతో బస్సు ప్రయాణాలపై ఆ ప్రభావం చూపుతోంది. చలికి గజగజ వణికిపోతోన్న ప్రయాణికులు ఏసీ బస్సులను ఎక్కేందుకు హడలిపోతున్నారు. దీంతో పలు రూట్లలో తిరిగే ఏసీ సర్వీస్ బస్సుల్లో సీట్లు ఖాళీగా కనిపిస్తున్నాయి. సీట్లు పూర్తిగా నిండకుండానే అలాగే వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో ఆర్టీసీ నష్టాలను నివారించాలని, ప్రయాణికులను ఆకర్షించేందుకు నెల రోజుల పాటు ఏసీ బస్సుల్లో ఛార్జీలను 10 నుంచి 20 శాతం తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ప్రయాణికులకు లబ్ది చేకూరుతున్న దృష్ట్యా బస్సుల్లో సీట్లు నిండటం సహా ఆదరణ పెరిగేందుకు ఉపకరిస్తుందని అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఉష్ణోగ్రతలు ఆంధ్రప్రదేశ్‌లో రోజు రోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయి. రాత్రివేళల్లో కొన్ని ప్రాంతాల్లో అతి తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీని ప్రభావంతో చలి విజృంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఆర్టీసీ పైనా దీని ప్రభావం పడింది. చలి విపరీతంగా పెరగడంతో పలు రూట్లలో ఆర్టీసీ ఏసీ బస్సులు ఎక్కే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పడిపోయింది. దీంతో ప్రయాణికుల సంఖ్యను పెంచేందుకు ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. రద్దీ తక్కువగా ఉన్న రూట్లలో పలు ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గించాలని ఆర్టీసీ నిర్ణయించింది. ఏసీ బస్సుల్లో సీట్ల ఖాళీలను బట్టి 10 నుంచి 20 శాతం ఛార్జీ తగ్గించాలని ఆర్టీసీ ఆదేశాలు జారీ చేసింది. బస్సుల్లో నిండిన సీట్ల సంఖ్యను బట్టి ఛార్జీలను డిసెంబర్ నెలకు మాత్రమే వర్తించేలా ఛార్జీలు తగ్గించాలని ఆర్టీసీ ఆదేశించింది.ఏ ఏ రూట్లలో ఏ బస్సుల్లో ఛార్జీలు తగ్గించాలనే నిర్ణయాన్ని జిల్లా ఇన్ చార్జిగా ఉన్న డీపీటీవోలకు అప్పగించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పలు రూట్లలో తిరిగే ఏసీ బస్సుల్లో ఛార్జీలను తగ్గిస్తూ ఆయా జిల్లాల డీపీటీవోలు ఆదేశాలు జారీ చేస్తున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు మధ్య నడిచే ఏసీ బస్సుల్లో చార్జీలను తగ్గిస్తూ ఎన్టీఆర్ జిల్లా డీపీటీవో ఎం. యేసుదానం ఆదేశాలు జారీ చేశారు. ఆది, శుక్రవారాల్లో మినహా మిగిలిన అన్ని రోజుల్లో ఏసీ బస్సుల్లో ఛార్జీలు తగ్గిస్తున్నట్లు తెలిపారు. తగ్గించిన చార్జీలు డిసెంబర్ 1 నుంచి 31 వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. విజయవాడ %-% హైదరాబాద్ మధ్య తిరిగే డాల్ఫిన్ క్రూయిజ్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 10 శాతం తగ్గించారు. ఆదివారం నాడు హైదరాబాద్‌కు, శుక్రవారం నాడు విజయవాడకు వెళ్లే రూటులో చార్జీ తగ్గింపు లేదని తెలిపారు.. అదే విధంగా విజయవాడ %-% బెంగళూరు మధ్య తిరిగే వెన్నెల స్లీపర్, అమరావతి బస్సుల్లో టికెట్ చార్జీ 20 శాతం తగ్గించారు. విజయవాడ %-% బెంగళూరు వెన్నెల ఏసీ స్లీపర్ బస్సుల్లో చార్జీ రూ. 2,170 రూపాయల నుంచి రూ. 1,770 రూపాయలకు తగ్గించారు. విజయవాడ-బెంగళూరు మధ్య అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ రూ. 1,870 రూపాయలు ఉండగా దాన్ని రూ. 1,530 రూపాయలకు తగ్గించారు. ఈ రూట్లో ఆదివారం బెంగళూరు కు, శుక్రవారం విజయవాడ కు వెళ్లే ప్రయాణికులకు చార్జీ తగ్గింపు లేదని అధికారులు తెలిపారు. విజయవాడ విశాఖపట్నం మధ్య నడిచే అన్ని అమరావతి ఏసీ బస్సుల్లో చార్జీ 10శాతం తగ్గించారు. విజయవాడ -విశాఖ -అమరావతి బస్సుల్లో చార్జీ రూ.1,070 రూపాయల నుంచి రూ. 970 రూపాయలకు తగ్గించారు. రాను పోను టికెట్లు ఒకేసారి రిజర్వు చేసుకున్న వారికి ఛార్జీలో 10 శాతం రాయితీ వర్తింపజేయనున్నట్లు ఆర్టీసీ తెలిపింది. ప్రయాణికులు సదావకాశాన్ని వినియోగించుకుని ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ నెలాఖరు వరకు ఛార్జీలు తగ్గింపు వర్తింపజేయాలని ఆదేశించారు. బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో తక్కువగా ఉంటే చార్జీపై తగ్గింపు ఇచ్చే గడువును మరికొన్ని రోజులు పెంచే అవకాశాలున్నట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ అనంతరం బస్సుల్లో రద్దీ పెరిగితే ఛార్జీల తగ్గింపును తీసివేయనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం
30 నవంబర్
2024







# దమ్ముంటే రా!

## ఏడాది పాలనపై తెలుసుకుందాం రా!

**మొదటి పేజీ తరువాయి**

కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.



# దీక్షా దివస్ సక్సెస్

## సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 29 :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్ధిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.

# సిద్ధిపేటలో దీక్ష చేయనివారు లేరు

## మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్, నవంబర్ 29 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం సిద్ధిపేటలో దీక్ష చేయని మనిషే లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు అన్నారు. ఉద్యమాల కోట దుబ్బాక, గజ్వేల్‌లోనూ దీక్ష చేశారని అన్నారు. సిద్ధిపేటలో నిర్వహించిన దీక్షా దివాస్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డితో పాటు భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి హరీశ్‌రావు పాలాభిషేకం చేశారు. అనంతరం హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో మన భాగస్వామ్యం.. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నంత గొప్పదని చెప్పారు. రేవంత్ ఏనాడైనా జై తెలంగాణ అన్నాడా అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డిపై ఒక్క ఉద్యమ కేసైనా ఉన్నదా అని అడిగారు. తమ మీద వందల కేసులు నమోదు చేశారని తెలిపారు. ఇచ్చిన తెలంగాణ ప్రకటనను కాంగ్రెస్ సర్కార్ వెనక్కి తీసుకున్నప్పుడు ఉద్యమం ఉవ్వెత్తున మొదలైందని.. అప్పుడు ఎమ్మెల్యేలంతా రాజీనామా చేయాలని తెలంగాణ ప్రజలు డిమాండ్ చేశారని గుర్తుచేశారు. అప్పుడు రాజీనామా చేయకుండా రేవంత్ రెడ్డి పారిపోయిండని విమర్శించారు. ఇప్పటి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా రాజీనామా చేయలేదని తెలిపారు. రేవంత్ రెడ్డి మీద ఉద్యమ కేసులు లేవు కానీ.. ఓటుకు నోటు కేసు మాత్రం



నమోదైందని హరీశ్‌రావు అన్నారు. అలాంటి రేవంత్ రెడ్డి కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తారా అని మండిపడ్డారు. తెలంగాణలో రేవంత్ రెడ్డిపై మరకలు వెంటాడుతూనే ఉంటాయని అన్నారు.

# దామగుండం అటవీలో కార్చిచ్చు!

## భారీగా ఎగిసిపడుతున్న మంటలు

**హైదరాబాద్, నవంబర్ 29(ఆర్ఎన్ఎ):** వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండంలోని అటవీ ప్రాంతంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. దీంతో అడవిలో మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. అయితే మంటలకు కారణాలు తెలియరవడంలేదు. నిన్న మధ్యాహ్నం నుంచి అడవిలో మంటలను గమనిస్తున్నట్టు స్థానికులు తెలిపారు. దీంతో పోలీసులు, అటవీ, అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు. ఇటీవల అటవీ ప్రాంతాన్ని నేవీ రాడార్ అధికారులు మ ఆధీనంలోకి తీసుకున్నారు. ఎంతమేర అటవీ ప్రాంతం నష్టమైంది అనే విషయాన్ని అధికారులు తేల్చాల్సి ఉంది. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. అటవీ ప్రాంతంలో కార్చిర్చు రేగడం ఇది ఒక్కసారే కాదు. ఇంతకు ముందు కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. కొద్ది రోజుల క్రితం నాగర్? కర్నూల్? జిల్లాలోని అమ్రాబాద్? టైగర్? రిజర్వ్?లో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ మంటలు అమ్రాబాద్, దోమలపెంట రేంజ్ పరిధిలోని గ్రామానికి సమీపాన ఉన్న అడవి నుంచి కృష్ణా నదికి సమీపాన ఉన్నటువంటి వజ్రాల మడుగు, తాటి గుండాల్లో భారీ స్థాయిలో మంటలు వ్యాపించాయి. ప్రమాదాన్ని గుర్తించిన ఫైర్? సిబ్బంది, సహాయంతో మంటలను అదుపు చేశారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

## మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన మల్లంపల్లి కల

**హైదరాబాద్, నవంబర్ 29 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రారంభానికి సిద్ధమైన చర్లపల్లి రైల్వే స్టేషన్

## రూ. 428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి

## 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు

## నేడు ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

## నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి..

**హైదరాబాద్, నవంబర్ 29 :** అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ. 428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నేడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు. ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.



# అదుపు తప్పి హైవే బ్రిడ్జి అంచుకు ఆర్‌టీసీ బస్సు



**హైదరాబాద్, నవంబర్ 29 :** జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శనివారం 30 నవంబర్ 2024



# ప్రారంభానికి సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు

## డిసెంబర్ 9న ముహూర్తం!

### ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా చకచకా ఏర్పాట్లు



హైదరాబాద్, నవంబర్ 29 : ఔటర్ రింగ్‌రోడ్డు వెంబడి హిమాయత్‌సాగర్ చెంత సిద్ధం చేసిన కొత్వాల్ గూడ ఎకో పార్కు సందర్శకుల కోసం సిద్ధమవుతోంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 9న దీన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ) చకచక ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు హెచ్ఎండీఏ పరిధిలో నిర్మాణం చేస్తున్న కాలనీ పార్కులనూ అందుబాటులోకి తేనున్నారు. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని దాదాపుగా 85 ఎకరాల విస్తీర్ణంలో కొత్వాల్‌గూడ ఎకో పార్కుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట హెచ్ఎండీఏ ఈ పార్కు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పార్కులో మొదటి దశ పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యాయి. మొత్తం రూ.300 కోట్ల భారీ అంచనా వ్యయంతో దీనిని అంతర్జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారు. నగర శివారు ప్రాంతంలో ఉన్న కొత్వాల్ గూడ ఎకో పార్కును పక్కనే హిమాయత్‌సాగర్ ఉంది. ఏడాది పొడవునా నిండుగా ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది సందర్శకులు ఈ జలాశయం చూసేందుకు వస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలోనే హెచ్ఎండీఏ చేపట్టిన ఎకో పార్కుతో ఎంతో మందికి కనులవిందుగా మారనుంది. ఇందులో భాగంగానే అతిపెద్ద అక్వేరియం అత్యంత ప్రత్యేకంగా ఉండనుంది. ఎకో పార్కులో తొలి విడతలో ఎలివేటెడ్ వాక్‌వే(నడక దారి), పక్షుల గ్యాలరీ, వివిధ రకాల పూలతో కూడిన ఉద్యానవనం, బటర్‌ఫ్లై పార్కు, పార్కులో అందంగా తీర్చిదిద్దిన పచ్చికబయళ్లను(గడ్డి) సందర్శకులకు అందుబాటులోకి తేనున్నారు.

# ప్రియుడితో కలిసి భర్త హతమార్చిన భార్య

## ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది

నాగర్ కర్నూల్, నవంబర్ 29 : తమ వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తనే ప్రియుడితో కలిసి దారుణంగా హత్య చేసిన ఘటన నాగర్?కర్నూల్ జిల్లాలో చోటుచేసుకుంది. ఈ హత్యపై ఎవరికీ అనుమానం రాకుండా ఆత్మహత్యగా చిత్రీకరించడానికి ప్రయత్నం చేసి, పోలీసులకు అడ్డంగా పట్టుబడ్డారు. ఈ ఘటనకు సహకరించిన మరో ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్?కు తరలించారు. కేసుకు సంబంధించిన వివరాలను నాగర్?కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు మీడియా సమావేశంలో వెల్లడించారు. వరాల్లోకి వెళితే, 2011లో కీర్తి, జగదీష్?లు ప్రేమ వివాహం చేసుకున్నారు. అనంతరం నాగర్?కర్నూల్?లో నివాసం ఉంటూ జీవనం సాగిస్తున్నారు. జగదీష్ బిజినపల్లి జిల్లా పరిషత్ కార్యాలయంలో అటెండర్?గా విధులు నిర్వహిస్తున్నాడు. బిజినపల్లి మండలంలో గుడ్లనర్వ గ్రామానికి చెందిన నాగరాజుతో కీర్తికి పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త తప్పుదారి పట్టి, వివాహేతర సంబంధంగా మారింది. ఈ విషయంపై కీర్తి, జగదీష్?ల మధ్య పలుమార్లు గొడవలు జరిగాయి. కీర్తి ప్రియుడు నాగరాజుకు కూడా తన భార్యతో ఈ వివాహేతర సంబంధంపై గొడవలు జరుగుతుండేవి. ఈ గొడవలకు ముగింపు పలకాలని కీర్తి, నాగరాజులు నిర్ణయించుకున్నారు. కీర్తి భర్త జగదీష్?ను హతమార్చితే తమ సంబంధానికి అడ్డు ఉండదని భావించారు. కీర్తి, నాగరాజు నవంబర్? 25వ తేదీన పథకం ప్రకారం మత్తు మందు కలిపిన మద్యాన్ని జగదీష్?కు తాగించారు.అయినా జగదీష్ చనిపోకపోవడంతో సమీపంలో ఉన్న కేఎల్?ఐ కాలువలోకి తీసుకెళ్లి అందులో ముంచి అతనికి ఊపిరాడకుండా చేసి చంపేశారు. అనంతరం ఎవరికీ అనుమానం రాకుండా కనిపించడం లేదంటూ కీర్తి నాటకం ప్రారంభించింది. ఆ తర్వాత వెంటనే కేఎల్?ఐ కాలువలో ఒక మృతదేహం దొరికింది. అది జగదీష్?దే అని గుర్తించారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పోస్టుమార్టం రిపోర్ట్?లో దొరికిన ఆధారాలతో విచారణ ప్రారంభించారు. ముందుగా జగదీష్? భార్య కీర్తిని విచారించిన పోలీసులు, అన్ని నిజాలను తెలుసుకున్నారు. జగదీష్ హత్యకు భార్య కీర్తితో పాటు ఆమె ప్రియుడు నాగరాజు, ఆమె తల్లి పద్మ కూడా సహకరించినట్లు కనిపెట్టారు. మత్తు పదార్థాలు అందించి హత్యకు సహకరించిన శివ, సుధాకర్, మోహన్, సాయికుమార్?ల ప్రమేయం కూడా ఉన్నట్లు విచారణలో తేలింది. మొత్తం ఏడుగురు వ్యక్తులు జగదీష్ హత్య కేసులో ఉన్నట్టు దర్యాప్తులో తెలుసుకున్నారు. నిందితులను కోర్టు ముందు హాజరు పరిచి రిమాండ్?కు తరలిస్తున్నట్లు నాగర్?కర్నూల్ డీఎస్పీ తెలిపారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

## మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల




హైదరాబాద్, నవంబర్ 29 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది. కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

# బిర్సా ముండా ముని మనవడు రోడ్డు ప్రమాదంలో మృతి

రాంచీ, నవంబర్ 29 : ఆదివాసీల ఆరాధ్యదైవం, గిరిజన వీరుడు బిర్సా ముండా ముని మనవడు మంగల్ ముండా శుక్రవారం మృతిచెందారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ అతను ఓ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అయితే గుండెపోటు రావడంతో ఆయన ప్రాణాలు విడిచారు. మంగల్ ముండా వయసు 45 ఏళ్లు. అర్ధరాత్రి 12.30 నిమిషాలకు ఆయన తుదిశ్వాస విడిచారు. రాంచీలో ఉన్న రాజేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఆయన మృతిచెందారు. జార?ండ్‌లోని ఖుంతి జిల్లాలో జరిగిన ప్రమాదంలో.. వాహనం రూఫ్ మీద నుంచి మంగల్ ముండా కిందపడిపోయారు. నవంబర్ 25వ తేదీన ఆ ప్రమాదం జరిగింది. తీవ్రంగా గాయపడ్డ అతనికి వెంటిలేటర్‌పై చికిత్స అందించారు. ప్రాణాలను కాపాడేందుకు ప్రయత్నించామని, కానీ సక్సెస్ కాలేకపోయినట్లు రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ హీరన్ బిరువా తెలిపారు. ప్రధాన మంత్రి కార్యాలయం, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి, జార?ండ్ సీఎంవో.. రిమ్స్ ఆస్పత్రితో టచ్‌లో ఉన్నారు.

# యూపీలో దారుణం..

## నర్సుపై సామూహిక అత్యాచారం



జలౌన్, నవంబర్ 29 : ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి, కర్రను చొప్పించి తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటన చురి? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ? పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళ్తుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు.. నలుగురు వ్యక్తులు ఆమెను పట్టుకొనగా.. ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పిందని తెలిపారు. ఈ ఘటనపై అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (జలాన్) ప్రదీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. ఒక మహిళను కొట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లిందన్నారు. మహిళ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్నారు.. ఆ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారన్నారు. పోలీసు బృందం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిందని.. ఈ క్రమంలో ఆమె కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేసిందన్నారు.. ఈ ఘటనపై తాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. అసలు విషయం త్వరలోనే తెలుస్తుందని చెప్పారు.

# కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుంది : ఎర్రబెల్లి దయాకర్‌రావు




హైదరాబాద్, నవంబర్ 29 : కేసీఆర్ పోరాటం ఎప్పటికీ గుర్తుండిపోతుందని, తెలంగాణ ఉద్యమ చరిత్రను మలుపు తిప్పిన రోజు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను ఫణంగా పెట్టిన వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. తెలంగాణను అద్భుతంగా అభివృద్ధి చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. కానీ ఇవాళ తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కేసీఆర్‌ను ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ బిడ్డలపై తుపాకీ పట్టుకుని తిరిగి.. నేడు తుపాకీరాముడు ముచ్చట్లు చెబుతున్నారని మాజీ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. త్వరలోనే తుపాకీ రాముడి తుప్పును ప్రజలు వదలగొడతారని విమర్శించారు.

# ములుగులో ఉద్రిక్తత

## బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు

ములుగు, నవంబర్ 29 : ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామపంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరుకుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

# అదుపు తప్పి హైవే బ్రిడ్జి అంచుకు ఆర్టీసీ బస్సు

## ప్రయాణికులకు గాయాలు

హైదరాబాద్, నవంబర్ 29 : జాతీయ రహదారి 161పై ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలం కన్సాన్ పల్లి దగ్గర శుక్రవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే బస్సు బ్రిడ్జి రెయిలింగ్ పైకి ఎక్కి ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమాచారం అందిన వెంటన పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. గాయపడిన ప్రయాణికులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉందని అన్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ప్రయాణికులను వేరే బస్సుల్లో వారి గమ్య స్థానాలకు చేర్చారు.





# పాకిస్థాన్‌లో భారత్ పర్యటించదు

- విదేశాంగ శాఖ కీలక ప్రకటన
- భారత మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలి
- ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి సూచన

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం టీమిండియా.. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లదని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఓవైపు ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఐసీసీ సమావేశం జరుగుతున్న వేళ.. భారత విదేశాంగ శాఖ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో పర్యటించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సూచించింది. భద్రతాపరమైన కారణాలతోనే పాక్‌లో పర్యటించలేమని స్పష్టం చేసింది. దాంతో హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించేందుకు ఐసీసీ ప్రయత్నాలు చేస్తుండగా.. అందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించడం లేదు. ఈ క్రమంలోనే ఐసీసీ శుక్రవారం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. టోర్నీ నిర్వహణపై మరికొద్ది గంటల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. ఇంతలోనే పాక్‌కు భారత జట్టును పంపించలేమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. 'ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించే విషయంపై ఇప్పటికే బీసీసీఐ తమ ప్రకటనను విడుదల చేసింది. అక్కడ భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే భారత జట్టును పంపించలేమని పేర్కొంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్నాం. కాబట్టి, టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లే అవకాశం లేదు.'అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించవద్దని పీసీబీకి ఆ దేశ ప్రభుత్వం సూచించింది. అవసరమైతే టోర్నీ నుంచి తప్పుకోవాలని కూడా సలహా ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకపోతే పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరగనుంది.

# కొనసాగుతోన్న తిలక్ వర్మ జోరు



టీ20 క్రికెట్‌లో టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ జోరు కొనసాగుతోంది. సౌతాఫ్రికా గడ్డపై వరుసగా రెండు శతకాలు నమోదు చేసిన ఈ హైదరాబాద్ బ్యాటర్.. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లోనే శతకం బాది పొట్టి ఫార్మాట్‌లోనే హ్యాట్రిక్ సెంచరీలు బాదిన తొలి బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్రకెక్కిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో హైదరాబాద్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న తిలక్ వర్మ.. మేఘాలయతో జరిగిన తొలి మ్యాచ్‌లో 151 పరుగులతో చెలరేగాడు. బెంగాల్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో 57 పరుగులతో రాణించాడు. రాజస్థాన్‌తో 13 పరుగులే చేసి విఫలమైన తిలక్ వర్మ.. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సౌతాఫ్రికా గడ్డపై అందుకున్న ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ప్రత్యర్థి జట్లను హెచ్చరిస్తున్నాడు. తిలక్ వర్మను ముంబై ఇండియన్స్ రూ.8 కోట్లకు రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ హైదరాబాద్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బిహార్.. నిర్ణీత 20 ఓవర్లల్లో 9 వికెట్లకు 118 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో రవి తేజ(4/26) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. సీవీ మిలింద్, అజయ్ దేవ్ గౌడ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. నితిన్ సాయి యాదవ్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం హైదరాబాద్ 12.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 119 పరుగులు చేసి ఘన విజయాన్నందుకుంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్(8) విఫలమైనా.. రోహిత్ రాయుడు(33 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 56 నాటౌట్), తిలక్ వర్మ(31 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ టోర్నీలో గ్రూప్-ఏలో ఉన్న హైదరాబాద్.. 4 మ్యాచ్‌లకు రెండు గెలిచి రెండు ఓడి నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

# హార్దిక్ మరోసారి విధ్వంసం



దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య విధ్వంసకర బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 29 పరుగుల ఊచకోతను మరువకముందే త్రిపురపై ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పర్వేజ్ సుల్తాన్ వేసిన ఓవర్‌లో నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో 28 పరుగులు పిండుకున్నాడు. బరోడాను మరోసారి విజయతీరాలకు చేర్చాడు. గ్రూప్-బీలో భాగంగా ఇండోర్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బరోడా ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన బరోడా అన్నింట్లోనూ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన త్రిపుర నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 109 పరుగులు చేసింది. కెప్టెన్ మన్‌దీప్ (50బీ 40 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధశతకం సాధించాడు. అభిమన్యు సింగ్ (3/19) మూడు, కృనాల్ పాండ్య (2/22) రెండు వికెట్లు తీశారు. అనంతరం ఛేదనలో బరోడా 11.2 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. హార్దిక్ పాండ్య (47బీ 23 బంతుల్లో, 3 ఫోర్లు, 5 సిక్సర్లు), మితేశ్ పటేల్ (37బీ 24 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. మణిశంకర్, సౌరభ్, పర్వేజ్ తలో వికెట్ తీశారు. అయితే పర్వేజ్ వేసిన 10 ఓవర్‌లో హార్దిక్ శివమెత్తాడు. తొలి బంతిని కవర్స్ మీదుగా సిక్సర్ బాదాడు. రెండో బంతికి పరుగులేమి చేయని హార్దిక్ ఆ తర్వాతి రెండు బంతుల్ని స్క్వేర్ లెగ్, మిడాఫ్ మీదుగా స్టాండ్స్‌కు తరలించాడు. అనంతరం థర్డ్ మ్యాన్ దిశగా బౌండరీ బాదిన ఈ స్టార్ ఆల్‌రౌండర్ ఆఖరి బంతిని మిడాఫ్ మీదుగా మరో సిక్సర్ బాదాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో గుర్జప్‌నీత్ సింగ్ వేసిన ఓవర్‌లో హార్దిక్ విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో ఏకంగా 29 పరుగులు వచ్చాయి. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో ఎడమచేతి వాటం బౌలర్ గుర్జప్‌నీత్ సింగ్‌ను సీఎస్కే రూ.2.2 కోట్లు వెచ్చించి తీసుకుంది.



## జో రూట్ ఖాతాలో


# మరో రికార్డు

ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఖాతాలో మరో రికార్డు నమోదైంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి-స్టీవ్ స్మిత్ రికార్డులను అధిగమించాడు. తన టెస్టు కెరీర్‌లో 150వ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అయితే కోహ్లి- స్మిత్ ఫ్యాన్స్ మాత్రం ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఎందుకంటే.. ఏ క్రికెటర్ కోరుకోని రికార్డును జో రూట్ అందుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక డకౌట్లు సాధించిన ఫ్యాబ్-4 బ్యాటర్‌గా రూట్ చెత్త రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు విరాట్ కోహ్లి, ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరిట ఉండేది. వీరిద్దరూ డబ్ల్యూటీసీలో ఏడు సార్లు డకౌటయ్యారు. జోరూట్ ఎనిమిది సార్లు డకౌటై ఈ చెత్త రికార్డు అందుకున్నాడు. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌పై డబుల్ సెంచరీ సాధించిన తర్వాత జో రూట్ నిలకడగా పరుగులు సాధించలేకపోతున్నాడు. గత అయిదు టెస్టు ఇన్నింగ్స్‌లో 90 పరుగులే చేశాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో నాలుగు బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకముందే పెవిలియన్‌కు చేరాడు. అయితే 150వ టెస్టులో డకౌటైన మూడో బ్యాటర్‌గా జో రూట్ మరో కోరుకోని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. స్టీవ్ వా (2002లో పాకిస్థాన్‌పై), రికీ పాంటింగ్ (2010లో ఇంగ్లండ్‌పై) తమ 150వ టెస్టులో గోల్డెన్ డకౌటయ్యారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. హాగ్లీ ఓవల్ వేదికగా న్యూజిలాండ్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి పర్యాటక జట్టు ఇంగ్లండ్ 74 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. యువ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (132 బ్యాటింగ్‌బీ 163 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్) అజేయ శతకంతో కదం తొక్కాడు. అతనికి తోడుగా కెప్టెన్ బెన్ స్టోక్స్ (37బీ 76 బంతుల్లో, 4 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. కివీస్ కంటే ఇంగ్లండ్ 29 పరుగుల వెనుకంజలో ఉంది. ఓలీ పోప్ (77బీ 98 బంతుల్లో, 8 ఫోర్లు), బెన్ డకెట్ (46బీ 62 బంతుల్లో, 6 ఫోర్లు) రాణించారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 319/8తో ఇవాళ ఆట ఆరంభించిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 91 ఓవర్లకు 348 పరుగులకు ఆలౌటైంది. గ్లెన్ ఫిలిప్స్ (58 నాటౌట్‌బీ 87 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ అర్ధశతకంతో జట్టుకు కీలక పరుగులు అందించాడు. కేన్ విలియమ్సన్ (93బీ 197 బంతుల్లో, 10 ఫోర్లు) టాప్ స్కోరర్. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రిడన్ కార్స్, షోయబ్ బషీర్ చెరో నాలుగు వికెట్లు, అట్కిన్సన్ రెండు వికెట్లు తీశారు.

## మెగా వేలంలో శ్రేయస్ అయ్యర్‌ను

# తీసుకోవాలనుకున్నాం

### ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్




ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రికార్డు ధరను దక్కించుకున్న విషయం తెలిసిందే. రూ. 27 కోట్ల భారీ ధరకు అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిషభ్ పంత్‌ను తిరిగి తీసుకునే ప్రయత్నం ఢిల్లీ క్యాపిటల్స్ చేయగా.. లక్నో అమాంతం అతని ధరను పెంచేసింది. దాంతో ఢిల్లీ క్యాపిటల్స్ వెనుకడుగు వేయాల్సి వచ్చింది. వాస్తవానికి మెగా వేలంలో తాము తీసుకోవాలనుకుంది రిషభ్ పంత్‌ను కాదని, టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేయాలనుకున్నామని ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్ తెలిపారు. కానీ పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడంతో వెనకడుగు వేసామని చెప్పాడు. తమ తొలి ప్రాధాన్యత ఆటగాడు చేజారడంతోనే పంత్ కోసం ప్రయత్నించామని వివరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్ ఆలోచనలు వేర్వేరుగా ఉండటంతోనే అతన్ని వేలంలోకి వదిలేసామని కూడా పార్థ్ జిందాల్ స్పష్టం చేశాడు. 'ఫ్రాంచైజీని నడిపించే విషయంలో రిషభ్ పంత్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ భేదాభిప్రాయాలు వచ్చాయి. అతని నాయకత్వం గురించి మేం (సహ యజమాని కిరణ్ గ్రంధి, జిందాల్) ఇచ్చిన ఫీడ్ బ్యాక్‌ను రిషభ్ పంత్ మరోలా అర్థం చేసుకున్నాడు. దాంతో భావోద్వేగపూరితమైన నిర్ణయం తీసుకున్నాడు. రిషభ్ పంత్‌ను జట్టులో కొనసాగించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నింటినీ చేశాం. టీమిండియాకు సారథ్యం వహించాలన్నది అతని కోరిక. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తన సారథ్య ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. అతన్ని ఆపేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించాం. కానీ పంత్ వెళ్లిపోవాలనుకున్నాడు. ఎప్పుడైతే పంత్‌ను రిటైన్ చేసుకోలేదో అప్పుడే అతని కోసం వేలంలో మళ్లీ ప్రయత్నించవద్దని అనుకున్నాం. కానీ అతనితో ఉన్న సత్సంబంధాలతోనే వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించాం. వాస్తవానికి పంత్.. వేలంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నప్పుడే నేను, కిరణ్ మరో ప్రత్యామ్నాయ ఆటగాడిని టార్గెట్ చేయాలనుకున్నాం. యస్ అయ్యర్‌ను మా ప్రైమరీ టార్గెట్‌గా పెట్టుకున్నాం. కానీ అతన్ని పంజాబ్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. మా ప్రైమరీ టార్గెట్ అయిన శ్రేయస్ మిస్సవ్వడం.. అతని తర్వాతే పంత్ వేలంలోకి రావడం.. రూ. 20.75 కోట్ల వద్దే బిడ్ ఆగిపోవడంతో ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా తీసుకోవాలనుకున్నాం. కానీ లక్నో ధరను భారీగా పెంచేసింది. రూ. 23 కోట్ల వరకైతే పంత్ కోసం పెట్టాలనుకున్నాం.'అని జిందాల్ పార్థ్ చెప్పుకొచ్చాడు.

# టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత ఆటగాళ్లపై కనక వర్షం

## రూ.259 కోట్లు కురిపించిన ఫ్రాంచైజీలు?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో చాలా మంది ఆటగాళ్లు భారీగా డబ్బులు సంపాదించారు. పంత్, అయ్యర్‌లు 25 కోట్లకు పైగా రాగా, వెంకటేష్ అయ్యర్ కూడా 20 కోట్ల రూపాయలకు పైగా రాబట్టగలిగాడు. అయితే, టి20 ప్రపంచకప్ గెలిచిన ఆటగాళ్లు ఐపిఎల్‌లో ఎంత డబ్బు తీసుకుంటున్నారో తెలుసా? టీ20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఆటగాళ్లు ఐపీఎల్ 2025లో మొత్తం రూ.259 కోట్లు సంపాదించబోతున్నారు. %ఙూూ% 2025లో ఆ 15 మంది ఆటగాళ్ల మొత్తం జీతం ఎంత అనేది ఇప్పుడు తెలుసుకుందాం?టీ20 ప్రపంచ కప్ విజేత జట్టులో రిషబ్ పంత్ కూడా ఉన్నాడు. ఈ ఆటగాడిని లక్నో సూపర్ జెయింట్స్ 27 కోట్ల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక మొత్తానికి అమ్ముడుపోయిన ఆటగాడిగా పంత్ నిలిచాడు. పంత్ తర్వాత విరాట్ కోహ్లి రూ.21 కోట్లు అందుకోబోతున్నాడు. విరాట్ కోహ్లిని %=జదీ% అట్టిపెట్టుకుంది. విరాట్ కోహ్లి ఈ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కూడా సారథ్యం వహించవచ్చు. మరి బౌలర్లకు ఎంత డబ్బు అందుతుందో తెలుసా? ప్రతి ఒక్కరూ తమ కష్టానికి తగిన ఫలాన్ని పొందారు. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన బౌలర్లు ఐపీఎల్‌లో కూడా భారీ మొత్తంలో డబ్బు సంపాదిస్తారు. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు రూ.18 కోట్లు, జడేజాలకు రూ.18 కోట్లు లభించనున్నాయి. మహ్మద్ సిరాజ్ రూ.12.25 కోట్లు అందుకోనున్నారు. బ్యాట్స్‌మెన్స్ గురించి మాట్లాడితే, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లు కూడా ఒక్కొక్కరు రూ.18 కోట్లు అందుకోబోతున్నారు. అక్షర్ పటేల్‌కు రూ.16.50 కోట్లు, సూర్యకుమార్ యాదవ్‌కు రూ.16.35 కోట్లు. కుల్దీప్ యాదవ్‌కు రూ.13.25 కోట్లు. శివమ్ దూబే 12 కోట్లు అందుకోబోతున్నాడు. కాగా, టీ20 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మకు రూ.16.30 కోట్లు అందనున్నాయి. ఈ విధంగా ఈ మొత్తం రూ.259 కోట్లు అవుతుంది. టీ20 ప్రపంచకప్ గెలవడం వల్ల జట్టులోని ప్రతి ఆటగాడు లాభపడ్డాడనేది స్పష్టంగా తెలుస్తోంది. ఈ ఆటగాళ్లందరూ తమ తమ జట్లను గెలిపించడానికి ప్రయత్నిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.





# అవును వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్

గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు.కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మే-రకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.



## బిజీగా మారిన త్రిష

### సినిమాల మీద సినిమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్-అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం-కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.



## మిల్కీబ్యూటీ ఎంట్రీ ఇండస్ట్రీకి అలా!

మిల్కీ బ్యూటీ తమన్నా కెరీర్ 15 ఏళ్లగా దేదీప్యమానంగా సాగిపోతున్న సంగతి తెలిసిందే. సీనియర్ నాయికగా ఇంకా సత్తా చాటుతూనే ఉంది. కొత్త భామలెంత మంది వచ్చినా? తనకు పోటీ కాదంటూ దూసుకుపోతుంది. ఇటీవలే %-%సికిందర్ కా ముఖద్దర్%-% సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో ప్రసారమవుతోంది. ఈ సందర్భంగా అమ్మడు కెరీర ప్రస్తానం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. %-%సినిమాల్లోకి రావాలని ఎప్పుడూ అనుకోలేదు. నా ఎంట్రీ అనుకోకుండా జరిగింది. 15 ఏళ్లగా నటిగా కొనసాగుతున్నా. ప్రతీ సినిమా ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకున్నా. ఎంతో మంది గొప్ప నటులతో కలిసి పనిచేసాను. ఆరంభంలో తెలుగు, తమిళ్ లో ఎన్నో విజయవంతమైన సినిమాలు చేసాను. అయినప్పటికీ నటిగా ఏదో చేయాలనే తప్పన ఇంకా నాలో తగ్గలేదు. విభిన్నమైనవి, నన్ను సవాల్ చేసే పాత్రలు చేయాలనిపించింది. కమర్శియల్ గా సక్సెస్ అందుకున్న తర్వాత ప్రయోగాలు చేయడం అనవసరం అని అంతా భావిస్తారు. కాకపోతే నేను అలా అనుకోలేదు. ఈ క్రమంలోనే బాహుబలిలో అలాంటి పాత్ర పోషించా. ఎన్నో ప్రశంసలు అందుకున్నా. అందులో నటించిన నటీనటులకు అదో టర్నింగ్ పాయింట్. ఆ తర్వాత కూడా విభిన్నమైన పాత్రలతో మెప్పిస్తున్నా. సికిందర్ సినిమాతో నటిగా కొత్త అద్యాయం ప్రారంభించా. గతంలో చేయని ఓ కొత్త పాత్ర ఇందులో చేసాను%-% అని అంది. యాక్షన్ థ్రిల్లర్ గా %-%సికిందర్ కా ముఖద్దర్%-% తెరకెక్కింది. ఇందులో తమన్నా వజ్రాలు దొంగతనం పాత్ర పోషించింది. నీరజ్ పాండే ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ప్రస్తుతం తమన్నా తెలుగులో ఓదెల-2లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇది లేడీ ఓరియేంటెడ్ చిత్రం. షూటింగ్ దశలో ఉన్న సినిమా వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986